వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 04 మార్చి 2024


## భక్తులతో పోటెత్తిన శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయం

లక్కిరెడ్డిపల్లె, మార్చి 3, ప్రభాతవార్త



శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. అమ్మవారికి మొక్కులు ఉన్న భక్తులు బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించుకున్నారు. క్యూలైన్ల ద్వారా అమ్మవారి దర్శనాన్ని భక్తులకు కల్పించి అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సీసీ కెమెరాల కనుసన్నల్లో ఈ ఏడాది గంగమ్మ జాతరను పటిష్టంగా నిర్వహించనున్నట్లు ప్రత్యేక అధికారి రవీంద్రరాజు తెలిపారు. ఇప్పటికే గంగమ్మ దేవత ఆలయం ఆవరణలో మొత్తం 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.2లక్షలు ఖర్చు చేసి 19 సీసీ కెమెరాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామన్నారు. ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. మార్చి 10, 11, 12న జరగనున్న గంగమ్మ జాతరకు ఇప్పటి నుంచే ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ముందు భాగంలో రూ.20లక్షల పైబడి ఆలయ నిధులతో సిమెంటు రోడ్లు నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. లక్కిరెడ్డిపల్లె ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దస్తగిరినే వెనకేసుకొస్తున్న సునీత

### - హత్యకేసుపై భరత్‌యాదవ్ సంచలన వ్యాఖ్యలు

పులివెందుల, మార్చి 3, ప్రభాతవార్త



మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డిని హత్యచేశానని అంగీకరించిన దస్తగిరిని వివేకా కుమార్తె సునీత వెనుకేసుకు వస్తున్నారని భరత్‌యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివేకానందరెడ్డిని చంపిన దస్తగిరిని ఎవరో వెనకుండి మాట్లాడిస్తున్నారన్నారు. గతంలో, ప్రస్తుతం దస్తగిరి ఆర్థిక పరిస్థితి ఏంటో చూస్తేనే తెలిసిపోతుందన్నారు. వైఎస్ సునీత ఇంటిలో పనిమనిషి బీబీ ద్వారా దస్తగిరితో సునీత మాట్లాడుతోందన్నారు. డబ్బు ఆమె ద్వారానే దస్తగిరికి అందుతోందన్నారు. సునీత వెనుకలేకుంటే సీఎంపై మాట్లాడే ధైర్యం దస్తగిరి ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఆమె డబ్బులు ఇవ్వకపోతే ఎన్నికల్లో పోటీచేస్తాననేంత డబ్బు ఎలా వస్తుందని ప్రశ్నించారు. వైఎస్ వివేకా రెండో భార్యకు ఆస్తి ఇవ్వాల్సి వస్తుందని వారే వివేకానందరెడ్డిని చంపించారన్నారు. వైఎస్ వివేకాను హత్య చేసింది దస్తగిరి, సునీల్‌యాదవ్, గంగిరెడ్డి అన్న ఈ విషయం వైఎస్ వివేకా హత్య తరువాత దస్తగిరి, సునీల్, ఎర్రగంగిరెడ్డి మాట్లాడుకుంటుంటే నేను విన్నానని, నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి నుండి డబ్బులు రావాలని ఎర్రగంగిరెడ్డి చెప్పే వారని, జైలులో ఉంటున్న గంగిరెడ్డి నోరు విప్పితే కేసు చిక్కుముడి వీడుతుందన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు.

### ఆస్తి కోసం

# తల్లిదండ్రులను చితకబాదిన కిరాతకుడు

### కేసు నమోదు చేసిన పోలీసులు





మదనపల్లెక్రైం, మార్చి 3 ప్రభాతవార్త :

ఆస్తిని పంచలేదని తనయుడు తల్లిదండ్రులను చితకబాదిన విషాదకర సంఘటన ఆదివారం మదనపల్లె పట్టణంలో చోటుచేసుకుంది. తల్లిదండ్రులను చితకబాదుతున్న సంఘటనకు సంబంధించి వీడియోలు వాట్సప్ గ్రూపులో హల్‌చల్ చేయటంతో వెంటనే స్పందించిన రెండవ పట్టణ సిఐ యువరాజ్ నిందితుడిపై కేసు నమోదు చేశాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన సిఐ నిందితుడిపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. వివరాలిలా వున్నాయి. పట్టణంలోని నీరుగట్టువారిపల్లి అయోధ్యనగర్‌కు చెందిన వెంకటరమణారెడ్డి, లక్ష్మమ్మకు మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి అనే ఇద్దరు కుమారులు వున్నారు. ఈ దంపతులకు బి.కొత్తకోట మండలంలో 3 ఎకరాల పట్టా భూమి, 2 ఎకరాల డికెటి భూమి వుంది. ఈ భూమిని ఇద్దరు కుమారులకు సమానంగా పంచాలని నిర్ణయించారు. అయితే 2 ఎకరాల డికెటి భూమి మూడు మండలాల పరిధిలో వుండటంతో పంపకం ఆలస్యం అయింది. దీంతో చిన్న కుమారుడు శ్రీనివాసులురెడ్డి వెంటనే తనకు ఆస్థి పంచి పట్టా ఇప్పించాలని తల్లిదండ్రులతో ఘర్షణ పడ్డాడు. ఈ నేపథ్యంలోనే తల్లిదండ్రుల ఇద్దరిని చేత్తో కొడుతూ కాలుతో తన్నాడు. తల్లి జట్టు పట్టి లాగి తీవ్రంగా హింసించాడు. ఈ దాడికి సంబంధించిన వీడియో తీసిన స్థానికులు వాట్సప్ గ్రూపులో షేర్ చేశారు. దీన్ని చూసిన సిఐ యువరాజు వెంటనే కేసు నమోదు చేశారు. నిందితుడిని పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది.

## కన్నకొడుకు కాదు కాలయముడు

**ఆస్థి కోసం వృద్ధ దంపతులపై కన్నకొడుకు దాడిపై మహిళా కమిషన్ సీరియస్**
**అన్నమయ్య జిల్లా ఘటన వీడియో వైరల్‌పై తీవ్రంగా స్పందించిన గజ్జల లక్ష్మి**
**కిరాతకుడిపై కఠిన చర్యలు కోరుతూ జిల్లా ఎస్పీతో మాట్లాడిన గజ్జల లక్ష్మి**
**బాధితులకు అండగా నిలవాలని రెవెన్యూ ఉన్నతాధికారులకు ఆదేశం**



గజ్జల లక్ష్మి
రాష్ట్రమహిళా కమిషన్ సభ్యురాలు

రాయచోటి, మార్చి 3, ప్రభాత వార్త :

ఆస్తుల పంపకం వృద్ధ తల్లిదండ్రులకు శాపంగా మారింది. కన్నకొడుకే కాలయముడిలా మారాడు. నవమాసాలు మోసి, కని పెంచిన తల్లిదండ్రులపైనే అత్యంత కర్కశంగా ప్రవర్తించాడు. వృద్ధ దంపతుల్ని నోటికొచ్చినట్లు అసభ్యకరమైన బూతులు తిడుతూ ఇష్టానుసారంగా చేతులతో పిడిగుద్దులు గుద్దుతూ కాళ్లతో ఎగిరెగిరి తన్నిన ఓ కొడుకు ఉన్మాదంపై రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్ అయింది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆదివారం సోషల్ మీడియాలో ప్రధానంగా వైరల్ అయి మహిళా కమిషన్ దృష్టికొచ్చింది. తక్షణమే స్పందించిన మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. అనంతరం మదనపల్లె టౌన్ సిఐ యువరాజ్‌తోను మాట్లాడి వృద్ధ తల్లిదండ్రుల పట్ల అత్యంత అమానుషంగా ప్రవర్తించి దాడి చేసిన ఘటనపై సీరియస్‌గా స్పందించాలన్నారు. సభ్యసమాజం తలదించుకునేలా క్రూరంగా దాడి చేసిన వైనంపై వీడియో వైరల్ కావడాన్ని చర్చించారు. దీనిపై సిఐ యువరాజ్ మాట్లాడుతూ మదనపల్లి టౌన్‌లోని అయోధ్య నగర్ ఏరియాలో ఆస్తి పంకాల నేపథ్యంలో తనకు సరైన న్యాయం చేయలేదని లక్ష్యమ్మ, వెంకటరమణారెడ్డి దంపతులపై వారి చిన్న కొడుకు శ్రీనివాసరెడ్డి దాడికి పాల్పడినట్లు శనివారం బాధితులు ఫిర్యాదిచ్చారని చెప్పారు. వెంటనే ఆ ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని బాధిత తల్లిదండ్రులను ప్రభుత్వ ఆసుపత్రికి కూడా తరలించి చికిత్స చేయిస్తున్నామని మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మికి ఆయన వివరించారు. దాడికి పాల్పడిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపి అతనికి తగిన బుద్ధి చెప్పాలని ఆమె పోలీసులను కోరారు. అదే విధంగా స్థానిక ఆర్డీవోతో కూడా ఆమె మాట్లాడి సీనియర్ సిటిజన్ యాక్టు కింద వృద్ధ తల్లిదండ్రుల రక్షణ భద్రతతో పాటు వారి పోషణకు సంబంధించిన ఏర్పాట్లపై మానవీయ కోణంలో తక్షణ స్పందన అవసరమని గజ్జల లక్ష్మి చెప్పారు. ఆస్తుల పేరిట కన్నతల్లిదండ్రులను వేధించే కర్కశ కొడుకులకు తగిన గుణపాఠం చెప్పే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను గజ్జల లక్ష్మి కోరారు.

## వృద్ధ దంపతులకు అండగా నిలవాలి

### కర్నూలు రేంజ్ డిఐజి విజయరావు

రాయచోటి, మార్చి 3, ప్రభాత వార్త :

ఆస్తి పంపకాల విషయంలో తల్లిదండ్రులపై తనయుడు ఘాతుకానికి వడిగట్టాడు. శనివారం సాయంత్రం దాడి చేసిన ఘటన ఆదివారం మదనపల్లెలో వెలుగు చూసింది. అన్నమయ్య జిల్లాలో జరిగిన ఈ ఘటనపై వీడియో వైరల్ అయింది. వృద్ధ తల్లిదండ్రుల పట్ల అత్యంత అమానుషంగా ప్రవర్తించి దాడి చేసిన ఘటనపై కర్నూలు రేంజ్ డిఐజి విజయరావు ఐపిఎస్ సత్వరమే స్పందించి బాధితులకు అండగా నిలవాలని మదనపల్లె 2 టౌన్ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. తమపై చిన్న కొడుకు శ్రీనివాసరెడ్డి దాడికి పాల్పడినట్లు శనివారం బాధితులు ఫిర్యాదు ఇచ్చారని చెప్పారు. వెంటనే ఆ ఫిర్యాదుపై మదనపల్లె 2టౌన్ పిఎస్ క్రైమ్ నెం. 77/2024 యు/ఎస్ 324, 506 ఐపిసి కింద కేసు నమోదు చేశామని, బాధిత తల్లిదండ్రులను ప్రభుత్వ ఆసుపత్రికి కూడా తరలించి వారికి భరోసా కల్పించి మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### బంగారు మాయలో

## రూ.18లక్షలు పోగొట్టుకున్న బాధితుడు

### డిఎస్‌పి వెల్లడి....ముగ్గురు నిందితులు అరెస్టు



రాజంపేటఅర్బన్ మార్చి 3, ప్రభాతవార్త

తక్కువ ధరకే బంగారు వస్తుందని అత్యాశకు పోయిన ఓ కుటుంబం ఏకంగా రూ.18లక్షలు పోగొట్టుకుంది. సకాలంలో పోలీసులు రంగంలోకి దిగడంతో ముగ్గురు మోసగాళ్లను పట్టుకున్నారు. రాజంపేట డిఎస్‌పి ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఓబులవారిపల్లి మండలం ఎల్లాయపల్లి గ్రామానికి చెందిన చేకూరి వెంకటరమణ వద్దకు ముగ్గురు యువకులు వెళ్లారు. మాయామాటలు చెప్పి తక్కువ ధరకే మంచి బంగారం ఇస్తామని నమ్మబలికారు.వారి మాయమాటలు నమ్మిన రమణ రూ.18లక్షల ఇవ్వడంతో వారు బంగారు ఇచ్చి అక్కడి నుంచి ఉడాయించారు. వారు ఆ సొమ్మును బంగారు నగల వ్యాపారికి చూపడంతో అవి నకిలీవని తేలింది. దీంతో రమణ తాను మోసపోయానని గ్రహించారు. వెంటనే ఓబులవారిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓబుల వారిపల్లి ఎస్ఐ జరిగిన మోసాన్ని ఎస్‌పికి, రాజంపేట డిఎస్‌పికి తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేశారు. నిందితులు మదనపల్లి, పలమనేరు ప్రాంతాలకు చెందిని వారిగా గుర్తించారు. పాత నేరస్తుల కేసులను కూడా పోలీసులు పరిశీలించారు. ఈ క్రమంలోని పర్వతాల సురేంద్ర, ముంతల వెంకటేష్, మాచంరెడ్డప్పగా గుర్తించారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. 217లో కాళహస్తిలోను, 2021లో పీలేరులోను ఇదే విధంగా నిందితులు మోసానికి పాల్పడడం, గుప్తనిధుల కోసం తవ్వకాలు జరపడం అమాయకులను టార్గెట్ చేసుకుని వారిని మోసం చేయడంలో వీరు నిందితులుగా ఉన్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రజలు అత్యాశకు పోయి మోసపోవద్దనీ, వాస్తవాలు గ్రహించి అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమావేశంలో రైల్వేకోడూరు సిఐ సరేంద్ర నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

**దూదేకుల కళ్యాణ మండపానికి 50 సెంట్లు వితరణకు హామీ..2లో**

**పోలియోను పూర్తిగా నిర్మూలిద్దాం ఆర్‌డిఓ హరిప్రసాద్ ...3లో**

### రెండు చుక్కలతో

# చిన్నారికి బంగారు భవిష్యత్తు

### నేటినుంచి ఇంటింటికి పల్స్‌పోలియో కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :



0-5 సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారులందరికి రెండు పోలియో చుక్కలు వేయించి చిన్నారికి బంగారు భవిష్యత్తుకు నూరేళ్ళ రక్ష అంటూ పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం అని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. జిల్లాలో నేటినుంచి రెండు రోజులు పాటు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం హార్సిలీహిల్స్‌లోని ఎమర్జెన్సీ మెడికల్ కేంద్రంలో పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నేటినుంచి చేపట్టే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1,93,946మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా వైద్యఆరోగ్యశాఖ కృషి చేస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలియో నిర్మూళన వందశాతం సాధ్యం అవుతుందన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అన్న నినాదాన్ని సమాజంలో విస్తృత పరచడంలో జిల్లా ప్రజారోగ్యశాఖ, స్త్రీ, శిశుసంక్షేమశాఖ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 4,5 తేదీల్లో మొబైల్ టీమ్‌ల ద్వారా ఇంటింటికి వెళ్ళి వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందన్నారు. 46మొబైల్ పోలింగ్ కేంద్రాలు 45 ట్రాన్సిట్ పాయింట్లతో 161 రూట్ సూపర్‌వైజర్లను వైద్యశాఖ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని భవిష్యత్తు తరాలకు సంపూర్ణ ఆరోగ్యకర పౌరులను అందిద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మదనపల్లె ఆర్డీఓ హరిప్రసాద్, వైద్యఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు భారీ మెజార్టీ అందించడమే లక్ష్యం



వేంపల్లె, మార్చి 3, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి భారీ మెజార్టీ అందించడమే లక్ష్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డిలు చర్చించుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సతీష్‌రెడ్డి వైకాపాలో చేరిన తరువాత ఆదివారం ఉదయం సతీష్‌రెడ్డి పులివెందులలోని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వద్దకు వెళ్లి కలిశారు. పులివెందుల నియోజకవర్గస్థాయిలోనే రాజకీయాలపై వారు చర్చించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా గెలుపే లక్ష్యంగా పనిచేద్దామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నడూలేని విధంగా ఈసారి భారీ మెజార్టీతో, ప్రజల సహకారంతో ప్రజల మనిషిగా ఆయనకు భారీ మెజార్టీ అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, ఇతర వాటిని ప్రజలకు వివరించి ఎన్నడూలేని విధంగా భారీ మెజార్టీ అందిద్దామని తెలిపారు. కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, హేమాద్రిరెడ్డి, లోకేష్ ఉన్నారు.

### ఎస్‌వి సతీష్‌రెడ్డికి సన్మానం

వైకాపాలో చేరిన ఎస్‌వి సతీష్‌రెడ్డిని కలిసేందుకు అభిమానులు వెల్లువెత్తున వేంపల్లెకు వస్తున్నారు. ఆయన అనుచర వర్గంతో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు సతీష్‌రెడ్డిని కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానిస్తున్నారు. వైకాపాలో చేరి మంచి నిర్ణయం తీసుకున్నారని ఆయనను అభినందించారు. వైకాపా మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, హజ్ కమిటి డైరెక్టరు మునీర్ అహమ్మద్, షాదీఖానా ఛైర్మన్ షేక్షావలి, గౌడ సంఘం యువజన విభాగ అధ్యక్షుడు రవిశంకర్‌గౌడ్, అలిరెడ్డిపల్లె చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టరు రామ కృష్ణారెడ్డి, డీలర్లు బికారి, షామీర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ అభయం.. కాంగ్రెస్ బ్రహ్మాస్త్రం

పులివెందుల టౌన్, మార్చి 3, ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామంలో ఇందిరమ్మ అభయం పథకం కాంగ్రెస్ బ్రహ్మాస్త్రం అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. పులివెందులలో ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ అభయం పథకం అమలు చేస్తుందన్నారు. ఈ పథకం కింద ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5వేల సాయం అందుతుందన్నారు. ఈ పథకం దేశంలోనే ప్రప్రథమం అని ఆయన అన్నారు. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల డబ్బు కలిపినా ఇందిరమ్మ అభయం పథకానికి సరిరావన్నారు. టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్ ఇందిరమ్మ అభయం ముందు బలాదూర్ అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా సంజీవిని లాంటిదని, ఏపీకి హక్కు అన్నారు. ప్రత్యేకహోదా వస్తే కేంద్ర పన్నుల్లో రాయితీలు లభిస్తాయని, అందువలన పరిశ్రమలు వస్తాయన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. పై తెలిపిన వన్నీ అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, అందుకోసం హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. తాను మళ్లీ ముఖ్యమంత్రి కాకుంటే ప్రస్తుతం అమలవుతున్న పథకాలన్నీ నిలిచిపోతాయని జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హంతకుల పార్టీ అయిన జగన్ పార్టీకి ఓట్లు వేయవద్దని ఒక చెల్లులు సునీత, ఆర్థిక నేరస్థుల పార్టీకి ఓట్లు వేయవద్దని మరో చెల్లెలు షర్మిల చెప్తోంటే జగన్ ముఖ్యమంత్రి పీఠాన్ని అతుక్కోవడం సిగ్గుచేటన్నారు. ఏ మాత్రం నైతిక విలువలు ఉన్నా జగన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుండి శాశ్వతంగా వైదొలగాలని తులసిరెడ్డి సూచించారు. మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి గోగుల రమేష్, కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరెడ్డి, సింహాద్రిపురం మండల శాఖ అధ్యక్షుడు శివ, ఉపాధ్యక్షుడు బ్రహ్మం, వేంపల్లె మండల శాఖ బోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి పాలెం సుబ్బరాయుడు, నాగరాజు, తరుణ్‌కుమార్‌రెడ్డి, నిఖిల్, స్టాన్లీ బాబు, విజయేంద్ర, వినయ్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### జిల్లా సంఘ సమావేశంలో సభ్యులు వెల్లడి

బద్వేలు అర్బన్ , మార్చి 03 ప్రభాతవార్త



జిల్లాలోని ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించడమే ధ్యేయమని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్తా రవికుమార్, సెక్రటరీ మిట్టా వెంకట శ్రీహరి, కోశాధికారి కాంబోజి గంగాధర్‌తో పాటు పలువురు పేర్కొన్నారు. ఆదివారం గండి క్షేత్రంలోని వాసవి అన్నదాన సత్రంలో కడప ఆర్యవైశ్య జిల్లా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ స్టేట్ జనరల్ సెక్రటరి మిట్టాకరుణాకర్, మాజీ అధ్యక్షులు పివిఎన్. ప్రసాద్, దొంతు సుబ్రమణ్యం, విద్యాకమిటి అధ్యక్షులు బుధవారం క్రిష్ణమూర్తి, పొలిటికల్ కమిటి నాయకులు సత్యనారాయణ, చెవుల వెంకటేశ్వర్లు, పబ్బతి రాము, పబ్లిక్ కమిటి అండ్ మీడియా సెల్ ఛైర్మన్ వల్లంకొండు వెంకటరమణ, వైస్ ప్రెసిడెంట్ కేవి.సుబ్బారావు. పబ్బతి చంద్రశేఖర్, చీదళ్ల వెంకటసుబ్బయ్య, చాటకొండు సుబ్బారావుతో పాటు గండి అన్నసత్రం అధ్యక్షులు రాయవరం శివరాం, మైలాపురం జగదీష్‌లు జిల్లాలోని పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రవికుమార్‌తో పాటు పలువురు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి పరిష్కరించేలా కృషిచేస్తామన్నారు. నిరుపేద ఆర్యవైశ్యులను ప్రతి మండల స్థాయిలో గుర్తించి వారికి అవసరమైన సేవలు అందించేలా తాము ముందుంటామన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఆర్యవైశ్యులలో వ్యాపారాలు చేసుకునేవారికి వివాహాలు కావాలంటే చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని, కేవలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వైపే చూస్తున్నారని, ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో వ్యాపారాలు చేసుకునే వారు ఇబ్బందులు పడతారన్నారు. ప్రతి మండలం నుంచి సిటీస్థాయిలో ఉన్న ఆర్యవైశ్యులందరూ వివాహ విషయాలలో సాఫ్ట్‌వేర్‌వారినే కాకుండా వ్యాపారులను గుర్తించి వివాహాలు జరిపించేందుకు ముందుకు రావాలన్నారు. గతంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం కొంతమేరకు అనేక కార్యక్రమాలు చేశారని వారిని ఆదర్శంగా తీసుకుని జిల్లాలో ప్రతి మండల స్థాయిలో పర్యటించి వైశ్యుల (మిగతా 2వ పేజీలో)

## నిండు జీవితానికి రెండే చుక్కలు

రైల్వేకోడూరు ప్రభాతార్త మార్చి 3



నిండు జీవితానికి రెండే చుక్కలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ తోట శివసాయి నేతృత్వంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ పోలియో చుక్కల పట్ల నిర్లక్ష్యం వహించకుండా చిన్నారుల తల్లిదండ్రులు బాధ్యతగా చుక్కలు వేయించాలని అన్నారు. పోలియోను పూర్తిస్థాయిలో తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైద్యులు డాక్టర్ రమేష్, బ్రహ్మకుమారి, సర్పంచు శివయ్య, రమేష్, నాగేంద్ర, రవూఫ్, కరీముల్లా, సలీం, వాటర్ ప్లాంట్ రాజా, చందు పాల్గొన్నారు.

## మైనార్టీలకు నిత్యం అందుబాటులో ఉంటా

### ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు ప్రభాతార్త మార్చి 3



రైల్వేకోడూరు మండలంలని మైనార్టీ వారికి నిత్యం అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధి విషయంలో తన వంతు కృషి చేస్తానని రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాఘవ రాజుపురం మైనార్టీల శ్మశానవాటికకకు ప్రహరీ, ఇతర పనులను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మైనార్టీలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని కోరారు. ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల సహకారంతో మైనార్టీలకు ఈద్గాను అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ ముజీబ్, కోడూరు మస్తాన్, షేక్‌సలీం, షఫీ, అన్వర్‌బాష, కరీముల్లా, రవూఫ్ పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మేడా రఘునాథరెడ్డి



రాజంపేట అర్బన్ మార్చి 3, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి ఆదివారం శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకు న్నారు. రాజ్యసభకు ఎంపికైన సందర్భంగా సోదరుడు మేడా మల్లి కార్జు న రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. అనం తరం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలవాలని శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట రాజంపేట వైసిపి నేతలు టి.సి. యోగీశ్వర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, పి.రాముయాదవ్, నియోజకవర్గ నేతలు ఉన్నారు.

## పల్స్‌పోలియో ప్రారంభించిన పోలా శ్రీనివాసులరెడ్డి

రాజంపేట అర్బన్ మార్చి 3, ప్రభాతవార్త



రాజంపేటలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి పోలియో కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఆదివారం రెడ్డివారిపల్లెలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వైస్ ఛైర్మన్ రవి, కౌన్సిలర్లు నవీన్‌కుమార్, పసుపులేటి సుధాకర్, మునాఫ్, న్యామతుల్లా, రాముయాదవ్ ఆయా వార్డుల్లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## 7న జిల్లా విస్తృత స్థాయి సమావేశం



కడప ఎడ్యుకేషన్, మార్చి 3, ప్రభాతవార్త

అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ కడప జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఈనెల 7వ తేదీ కడప నగరంలోని ఓం శాంతినగర్ పార్టీ కార్యా లయంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పాయిపల్లి గంగులయ్య పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.సుందర్రామరాజు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిగ శ్రీనివాసులు, శివశంకర్, లక్ష్మయ్య, సుబ్బరాయుడు, చరణ్ పాల్గొన్నారు.

## రాయలసీమ జోనల్ సెక్రటరీగా డివియస్ రాజు



రాజంపేట అర్బన్ మార్చి 3, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.వియస్.రాజు ఆదివారం తాళ్లపాకలో జరిగిన సంఘం సమావేశంలో రాయలసీమ జోనల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్నమయ్య ధాన్య మందిరంలో సమావేశం జరిగింది. పలు సమస్యలపై చర్చించారు. గ్రామీణ వైద్యుల సమస్యలపై సమీక్షించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి చేయూత లభించడం లేదని ఐక్యంగా పోరాడుతేనే గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం అవుతాయని తీర్మాణించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె.విస్ నాయుడు, డాక్టర్ ఆంజనేయులు, నైషాద్ ఆలీ, బద్లేఉ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోల్‌సెక్రటరీగా తనను ఎంపిక చేసినందుకు జోనల్ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శికి గణపతిరావుకి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామీణ వైద్యుల సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు.

## పోరుబాటలో బిజెపి నాయకులు

రైల్వేకోడూరు ప్రభాతార్త మార్చి 3

రైల్వేకోడూరు మండలంలోని రెడ్డివారిపల్లి అరుంధతివాడలో బిజెపి నాయకులు పి. సురేష్ ఆదేశాల మేరకు జయప్రకాష్ వర్మ, తోట శ్రీనివాసులు, సుబ్బారావు అందరివాడు ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. బిజెపి పథకాల పట్ల ప్రజలు ఎంతో ఆసక్తిగా ఉన్నారని వర్మ పేర్కొన్నారు.

## లక్షుంపల్లెలో టిడిపి పథకాలపై విస్తృత ప్రచారం

రాజంపేట అర్బన్ మార్చి 3, ప్రభాతవార్త



మండలంలోని లక్షుంపల్లె, హరిజనవాడలో టిడిపి గ్రామీణ నాయకులు సుబ్బ నర్సయ్య నాయుడు ఆధ్వర్యంలో సూపర్-6 పథకాలపై ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబునాయుడు ప్రవే శ పెట్టిన సూపర్ 6 పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సెవన్‌వారి పల్లి సర్పంచ్ కోటయ్యనాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నా ఓటే నా భవిష్యత్తు

రాజంపేట అర్బన్ మార్చి 3, ప్రభాతవార్త



ఎపి టుమారో సంస్థ నిర్వహిస్తున్న కాంపిటేషన్‌లో భాగంగా మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువత సందేశాలతో స్ఫూర్తిదాయకంగా నిలిస్తే వారికి రూ. 2లక్షల బహుమతి అందజేస్తామని టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్య దర్శి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో మైఓట్‌మై ఫ్యూచర్ వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఓటుపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన పోస్టర్ లేదా వీడియో సందేశాన్ని పంపించిన వారికి రూ. 2లక్షల ప్రైజ్‌మణీ అందజేస్తామన్నారు. ఈనెల 4వ తేదీ లోపు మొదటిసారి ఓటు వేసే యువకులు క్యూఆర్‌కోడ్ ఉపయో గించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మార్చి 12వ తేదీ లోగా తమ సందేశాన్ని పంపాలన్నారు. ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ సందేశం ఉండాలని పేర్కొన్నా రు. సమావేశంలో ఎపి టుమారో కార్య నిర్వాహకులు వెంకటేష్, హరి, సాయి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని సంచార జాతులు

కడప కార్పొరేషన్, మార్చి 3, ప్రభాతవార్త:

సంచార జాతుల విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో 12 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రవి పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సంచార జాతుల సంఘం జిల్లా కమిటీ నూతన అధ్యక్షులు కత్తి రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సంచార జాతుల చైతన్య యాత్ర సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంచార జాతుల వర్గీయుల విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రతి జిల్లాలో ప్రత్యేక రెసిడెన్షి యల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



చాపాడు, మార్చి 03, ప్రభాతవార్త

అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5సంవత్సరాల లోపు పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మి ద్దాం అని ఎమ్మెల్యే ఎస్.రఘు రామిరెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన చాపాడులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 45 పోలి యో బూతులు, 90టీములు, 180మంది టీమ్ సభ్యులు అయిదు రూట్లలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా 98శాతం పల్స్ పోలియో విజయ వంతమైందని తెలిపారు. కుచ్చుపాప గ్రామంలో మండల అధ్యక్షులు లక్షుమయ్య, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులు డాక్టర్ కావ్య మాధురి, డాక్టర్ ఓబులేస్‌లు పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాఘవయ్య, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలి

### సీఐ శ్రీనాథ్ రెడ్డి



చాపాడు, మార్చి 03, ప్రభాతవార్త

ఈనెల 8వ తేదిన మహా శివరాత్రి సంధర్భంగా అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో జరిగే శివరాత్రి ఉత్సవములకు వచ్చే భక్తులకు అసౌకర్యం లేకుండా దేవస్థాన కమిటి సభ్యులు చర్యలు తీసు కోవాలని మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. ఆదివారం అల్లాడుపల్లె శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు పాలకవర్గంతో సమావేశం నిర్వహించారు. ఈ సంధభ్బంగా శివరాత్రికి వచ్చే భక్తులకు క్యూ లైన్‌ల ఏర్పాటుతో పాటు వీఐపి టోకెన్లు, కార్ పార్కింగ్ స్థలం తదితర ముఖ్య అంశాలపై చర్చించారు. కార్య క్రమంలో ఎస్ఐ ఆర్వీ కొండారెడ్డి, దేవస్థానం ఛైర్మెన్ వెంకట సుబ్బారెడ్డి(ఉదయ్), ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసులు, అల్లాడుపల్లె సర్పంచ్ కిషోర్ కుమార్‌రెడ్డి, స్వామి వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వర్ రెడ్డి, అర్చ కులు నరేంద్ర శర్మ, చిన్న, భరత్, గోవిందు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



సమస్యలు తెలుసుకుని వారి అభివద్దేయ్యంగా కృషిచేస్తామని ఇందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి కృషిచేస్తామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాస్థాయిలో కమిటి సభ్యులతో సమావేశం ఏర్పాటుచేస్తామన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బుధవారం క్రిష్ణమూర్తి, పీవీఎన్. ప్రసాద్, దొంతు క్రిష్ణమూర్తి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు విద్యానిధి ద్వారా పలువురు ముందుకు వచ్చి చేయూతనివ్వాలన్నారు. ఆర్యవైశ్యులలో బాగా చదువుకోవాలనే ఆలోచన ఉండి స్తోమత లేనివారికి ఈ విద్యానిధి దా ్వరా చేయూ త నిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వైశ్యులకు ఫీజు రీఎంబర్స్‌మెంటు కల్పిం చడం జరిగిందని ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలన్నారు. ఆర్యవైశ్యులలో కూడా ఎక్కువశాతం ఉన్నత చదువులు చదివి సాఫ్ట్‌వేర్ వైపు వెళ్తున్నారని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని చేరకోవాలన్నారు. అనంతరం గండిక్షేత్రం అధ్యక్షులు రాయవరం శివరాం, పచ్చిపులువు మురళి కిశోర్‌తో పాటు పలువురు కమిటి సభ్యులు జిల్లా సంఘం అధ్యక్షులు రవికుమార్‌ను సత్కరించి అమ్మవారి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలోని పలువురు కమిటి సభ్యులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్సీ

దువ్వూరు, మార్చి 03, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వాటితో పాటు అభివృద్ధి పనులు కూడ జరుగు తున్నాయని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మనే రాంపల్లె గ్రామంలో గ్రామస్థులతో మాటామంతి జరిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటిస్తూ సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా ఇంకా ఏమైన సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలను ఆరా తీశారు. సంక్షేమ పథకాల పట్ల ప్రజలందరు సంతృప్తి వ్యక్తం చేశారని, అలాగే తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అయ్యేందుకు సహకరిస్తామని ప్రజలు హామిఇచ్చారన్నారు. ఆయనతో పాటు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా సంక్షేమ పథకాలను వివరిస్తూ తిరిగి శాసనసభ్యునిగా రఘురామిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, లక్షుమయ్య, హరినాథ్ రెడ్డి, గంగాధర్ యాదవ్, మండల వైకాపా కన్వీనర్ చిరాకి బాష, పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను పరిశీలించిన డీఎంహెచ్ఓ

దువ్వూరు, మార్చి 03, ప్రభాతవార్త



మండల పరిధిలో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వైద్యశాఖ అధికారి నాగరాజు, డిప్యూ టి డీఎంహెచ్ఓ మల్లేష్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో కేంద్రాల వద్ద పిల్లలకు పోలియో చుక్కలు వేసే విధానాన్ని గమనించారు. పల్స్ పోలియో కేంద్రాలకు తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొని వచ్చి పల్స్ పోలియో చుక్కలు వేయించుకునే విధంగా ఆరోగ్య సిబ్బంది ఆదేశాలు జారీ చేశారు. మండలంలో 5788మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయవలసి ఉండగా 5564మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. 96శాతం పోలియో చుక్కలు వేశామని, మిగిలిన 4శాతం సోమ, మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సురేష్‌బాబు, వికసిత, హేమలత, సిబ్బంది విజయకుమారి, సువర్ణ, రాజగోపాల్, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఖాజీపేట, మార్చి 03, ప్రభాతవార్త



ఖాజీపేట మండలం బుడ్డాయి పల్లె గ్రామ శివారులో ఆదివారం నాడు గుర్తు తెలియని మృతదేహాన్ని ఖాజీపేట పోలీసులు గుర్తించారు. మరణించిన వ్యక్తి వయస్సు 40 నుండి 45 సంవత్సరాలు ఉంటుంది. ప్యాంటు,షర్టు ధరించి ఉన్నాడు. గ్రామ శివారులో మృతదేహాన్ని చూసిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. మృతదేహం ఎవరికి సంబంధించిందో గుర్తు పట్టిన వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఖాజీపేట సీఐ రామాంజులు అన్నారు. సీఐ 91211 00623 అనే నంబరుకు సంప్రదించాలన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం

ఖాజీపేట, మార్చి 03, ప్రభాతవార్త



ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు, ఎస్.ముబీన్, ఎస్.ఆయేషా సుల్తాన్, ఎంపీడీఓ ఎంవీ రమణల ఆధ్వర్యంలో ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మిడుతూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో 77 బూత్స్‌లోని 0 నుండి 5సంవత్సరాల లోపు 5663 పిల్లలకు వేయవలిసి ఉండగా 5530 పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పోలియో చుక్కలు వేయడం వల్ల అంగవైకల్యం రాకుండా నివారించ వచ్చు అన్నారు. పోలియో చుక్కలు వేయించుకోని మిగతా పిల్లలకు సోమ, మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియ అధికారి వెంకటరెడ్డి, ఎంపీహెచ్‌ఈఓ బి.నాగభూషణం, టి.పెంచలరెడ్డి, ఎంపీవీ ప్రసాద్, సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 03, ప్రభాతవార్త




స్థానిక నెహ్రూ రోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ యూ నిట్-1 ఆధ్వర్యంలో మూడవ రోజు పెద్దశెట్టిపల్లె గ్రామంలోని విద్యార్థులు సీజనల్ వ్యాధులపై అవగాహణ కల్పించారు. ఈ సంధర్భంగా కళాశాల కరస్పాండెంట్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తే సీజనల్ వ్యాధులు, జ్వరం, దగ్గు, ఇన్ఫెక్షన్స్ లాంటి వన్ని దరిచేర వన్నారు. కళాశాల ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారనకు తీసుకోవా ల్సిన చర్యలు గురించి చెప్పారు. ఎన్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామలక్ష్మిరెడ్డి మాట్లాడుతూ వేసవిలో అధిక ఉష్ణోగ్రతల ప్రభావంతో డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుందని ఈ సమస్య ఎదురుకాకుండా ఉండాలంటు నీరు, నిమ్మ రసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ వంటి వాటిని తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నాగరాజు, యాసీన్ పాల్గొన్నారు.

## అందరికి సమానమైన వైద్యం ఐఎంఏ లక్ష్యం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 03, ప్రభాతవార్త



సార్వజనీన వైద్యం ఐఎంఏ లక్ష్యమని ఐఎంఏ రాష్ట్ర సెక్రటరీ ఫణీధర్, ప్రవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏవి సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక త్యాగరాజరెడ్డి కళ్యాణమండపంలో ఐఎంఏ సౌత్ జోన్-3 రాష్ట్ర మెడికల్ ట్రైనింగ్‌కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఐఎంఏ ఒక దేశ వ్యాప్త సంస్థ అని, 1764శాఖలు దేశవ్యాప్తంగా ఉండగా, 4లక్షల మంది వైద్యులు సభ్యులుగా ఉన్నారన్నారు. ఈ కార్యవర్గంలో తమకు స్థానం కలగడం ఆనందకరమన్నారు. ప్రజలు వైద్యానికి అయ్యే ఖర్చులో 63శాతం భరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం 37శాతం మాత్రమే ఇస్తారని, అనేక ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్న ఈ శాతం అందడం బాధాకరమన్నారు. పన్ను ఆధారితంగా అయినా ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలు ఆరోగ్య ఖర్చులతోనే పేదరికంలో కూరుకు పోతున్నారని అన్నారు. అన్ని రకాల వైద్యాలకు కలిపే యోచనలో కేంద్రం ఉందని, ఇది సరైన యోచన కాదన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ ప్రొద్దుటూరు అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జివిజి మహేష్, డాక్టర్ హరీష్, డాక్టర్ త్యాగ రాజ రెడ్డి, డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ జయరామిరెడ్డి, డాక్టర్ సింగం భాస్కర్ రెడ్డి, డాక్టర్ సాయిప్రసాద్ రెడ్డి, డాక్టర్ రవిచంరదారెడ్డి, డాక్టర్ సురేష్, రాష్ట్ర వ్యాప్తంగా 425మంది వైద్యులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో పల్స్ పోలియో

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 03, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 0-5 సంవత్సరాల చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ గజ్జల వెంకటేశ్వరరెడ్డి, సభ్యులు బాల సూర్యా రావు, డాక్టర్ రాజా రామ్మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## పోలియో వ్యాధి నిర్మూళనకు కృషి చేయాలి

### ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 03, ప్రభాతవార్త



పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ రాముల పేట అర్బన్ హెల్త్ సెంటర్ నందు పిల్లలకు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పోలియో చుక్కలు వేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశం అంతా ఒకే రోజు ఒకేసారి పుట్టిన బిడ్డ మొదలుకొని 5సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్నారని, శ్రీరాముల పేట దద్దర శాసనమండలి సభ్యులు రమేష్‌యాదవ్, శ్రీరాముల పేటలో మున్సిపల్ ఛైర్మెన్ బి.లక్ష్మిదేవి, పాతబస్టాండ్ నందు జిల్లా ప్రోగ్రాం అదికారి డా.శశిభూషన్ రెడ్డి, మున్సిపల్ ఆఫీసు సెంటర్ నందు కమీషనర్ రఘురామిరెడ్డి, పవర్‌హౌస్ రోడ్డు సెంటర్ నందు అర్బన్ వైద్యాధికారి డా.ఇళయరాణి, డా.శివప్రసాద్‌రెడ్డి, ఉర్దూ ప్రైమరి స్కూల్ సెంటర్ నందు డా.నజీర్‌బాష వార్డ్‌ల నందు వార్డ్ కౌన్సిలర్లు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ వైద్యాధికారులు భరత్‌నారాయణ, మౌనిక, దినేష్, హిమబిందు, అలీమ్, పూజిత, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, హెచ్ఐఓ వెంకటరత్నం, రూట్ సూపర్‌వైజర్స్ పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 03, ప్రభాతవార్త



30వ వార్డులో స్థానిక వైసీపీ నాయకుడు మీగడ చంద్రశేఖర్ రెడ్డి నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్య కర్తలు, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ సమాజం వైసిపి వైపే

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 03, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నివసిస్తున్న ముస్లిం, మైనార్టీ సమాజ మంతా వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ వైపే ఉందని రానున్న ఎన్నికలలో వైసిపిని గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దంపతులు, కుమారుడు రాఘవేంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రేస్ పార్టీని ఆశీర్వదించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో ముస్లిం మైనార్టీ వార్డులన్ని వైకాపా అభ్యర్థిగా తనను గెలిపించేందుకు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. ఎసంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని అన్నారు. ప్రతి వార్డులో స్థానిక నాయకత్వం ప్రజలతో మమేకమై నిత్యం ప్రజాసమస్యల పరిష్కారంలో ముందున్నారని కాబట్టే మాకు ప్రజల నుండి అత్యంత ఆదరణ లభిస్తుంది అన్నారు. నిజంగా వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ ద్వారా ప్రజలకు మేలు జరిగి ఉంటేనే తిరిగి మమ్మల్ని గెలిపించాలని లేదంటే తిరస్కరించాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిఏవి నాగరాజు, కౌన్సిలర్లు కమాల్‌బాష, జిలానిబాష, మన్నె సత్యం వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## దూదేకుల కళ్యాణ మండపానికి 50సెంట్లు వితరణకు హామీ

### ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు, మార్చి 03, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో నూర్ బాషా దూదేకుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నూర్ బాషా దూదేకుల కులస్థులు సుమారు 15వేల మంది ఉన్నారని, దాదాపుగా అన్ని పేద కుటుంబాలని పెళ్లిల్లు ఎదుర్కొం టున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నూర్ బాషా దూదేకుల పంఘం కళ్యాణమండపానికి 50సెంట్లు స్థలాన్ని వితరణగా ఇచ్చేందుకు హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి సంఘం పెద్దలు నాయకులు ధన్యవాదాలు తెలుపుతూ ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నూర్ బాషా దూదేకుల సంఘం నాయకులు, కుల సభ్యులు సుమారు 500మంది దాక పాల్గొన్నారు.

## పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్ఎస్‌పీ పోటీ

కడప ఎడ్యుకేషన్, మార్చి 3, ప్రభాతవార్త




దేశవ్యాప్తంగా జరగనున్న 18వ పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆర్ఎస్‌పీ తరుపున 25 స్థానాల్లో పోటీ చేయబోతున్నట్లు రాష్ట్ర కన్వీనర్ సుబ్బరాయుడు తెలిపారు. కడప నగరంలోని వారి కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో, బీజేపీ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల మధ్య కులాల పేరుతో మతాల పేరుతో చిచ్చు పెట్టి విచ్చిన్నం చేసి దాడులకు పాల్పడుతున్నారన్నారు. సోమవారం చెన్నైలో జరుగు ఆర్ఎస్‌పీ సెంట్రల్ కమిటీ సమావేశానంతరం అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ కల్యాణ్, ఓబులేసు, కమిటీ సభ్యులు రవికాంత్ నరేంద్ర, భాస్కర్, దారా గోపీ, నరసింహారావు, సురేష్ పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో పల్స్‌పోలియో విజయవంతం

తంబళ్లపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగినట్లు కోసువారిపల్లె మెడికల్ ఆఫీసర్ అనుపమ తెలిపారు. ఉదయం తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఆనంద్‌కుమార్ పల్స్ పోలియో చుక్కలు చిన్నారికి వేసి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని 3 పల్స్ పోలియో బూతులలో 4727 మంది 0-5 ఏళ్ల వయసు లోపు చిన్నారులకు గాను 4478 మందికి పోలియో చుక్కలు వేశారు. అదనంగా బస్టాండ్లలో జనసంచార కేంద్రాల వద్ద 183 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మొత్తం 4718 మంది చిన్నారులకు 99.8 శాతం పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పూర్తి సహకారం అందించారు.

## రాజంపేటలో మీ గెలుపు ఖాయం

– టీడీపీ రాజంపేట ఉపాధ్యక్షుడు కొటాల శివకుమార్

తంబళ్లపల్లె, మార్చి 3, ప్రభాతవార్త :



రాజంపేట పార్లమెంటు ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం గెలుపు ఖాయం అయిపోయిందని టీడీపీ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు కొటాల శివకుమార్ ఆయన అన్నారు. ఆదివారం ఎంపీ అభ్యర్థి సుబ్రమణ్యంతో పాటు కొటాల శివకుమార్‌లు తంబళ్లపల్లె మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు తెదేపా మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను గ్రామీణ ప్రజలకు వివరించారు. గత ఐదేళ్లుగా తంబళ్లపల్లెలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా అన్ని రకాలుగా నియోజకవర్గంలోని సహజ వనరులను నిలువు దోపిడీ చేశారని విమర్శించారు. తంబళ్లపల్లెలో వైకాపా నాయకుల భూ దోపిడీ, ఇసుక, మైనింగ్ మాఫియా, పేదల భూముల ఆక్రమణ, దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులు బనాయించడం ఇవి వారు చేసిన అభివృద్ధి అని ఎద్దేవా చేశారు. రాబోయేది టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని ఈ వైకాపా అరాచక మూకలను తరిమి కొట్టడానికి ప్రజలు తమ అమూల్యమైన ఓటును తెదేపా సైకిల్ గుర్తుకు వేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా తిరిగి అన్ని వర్గాల ప్రజల సుపరిపాలన కోసం సహకరించాలని కోరారు. వారి వెంట మండలంలోని తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మీ చిన్నారి నిండు జీవితానికి రెండు చుక్కలు

– అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

బి.కొత్తకోట, మార్చి 3, ప్రభాతవార్త:



మన ఇంట ఆరోగ్యంగా నడయాడే చిన్నారి నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలతో వారి భవిష్యత్తులో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండడానికి జిల్లా ప్రజా ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ సూచించారు. ఆదివారం ఆయన హార్సిలీహిల్స్‌లో ఎమర్జెన్సీ మెడికల్ కేంద్రంలో పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ వంద శాతం పోలియో చుక్కలు వేయాల్సిన సామాజిక బాధ్యత వైద్య, శిశు సంక్షేమ శాఖ తీసుకోవాలని సూచించారు. 4, 5 తేదీల్లో జిల్లాలో ఇంటింటికి పల్స్ పోలియో కార్యక్రమం కొనసాగించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 193946 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లె ఆర్డీవో హరిప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖాధికారులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో డేటాసైన్స్‌పై అవగాహన

మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :



మదనపల్లె సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు డేటా సైన్స్‌పై అవగాహన కల్పించారు. డేటాసైన్స్ ఫర్ స్టార్టప్ పయనీర్స్‌పై ఒక్కరోజు వర్క్‌షాపు నిర్వహించబడింది. ఈ వర్క్‌షాపులో ఎంకె.శ్రీదత్త టెక్నికల్ కన్సల్టెంట్, పి.మహమ్మద్ రిజ్వాన్‌అలీ, సీనియర్ మేనేజర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డేటా సైన్స్‌ను ఉపయోగించుకొని ఎలా ఉద్యోగ అవకాశాలు సంపాదించాలనో తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీని ఉపయోగించుకొని ఎన్నో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలని విద్యార్థులకు తెలిపారు. డాక్టర్ ఆర్ఎండి షఫి మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మేధస్సును పెంచుకోవాలన్నారు.కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపిపార్టీ దోచుకోవడం, దాచుకోవడం పనిగాపెట్టుకొంది

టిడిపిపార్లమెంటు సమన్వయకర్త ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి కూలగొట్టడం, దాచుకోవడం, తనఖాలు పెట్టడం తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులు అమ్మకాలు అమ్మకం ఖాయమని టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. ఆదివారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలనో ఆయన మాటాడుతూ ఏపి సచివాలయాలను తనఖా పెట్టడంపై మండిపడ్డారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమరావతి రాజధానిగా నిర్మించిన సచివాలయాన్ని బ్యాంకుకు తనఖా పెట్టడం సిగ్గుచేటుగా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో బస్సుచార్జీలు, కరెంటు చార్జీలు, నిత్యవసర దరలు పెరిగిపోయాయన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు ఇస్తూనే మరోవైపు ధరలు పెంచి దోపిడి చేస్తున్నాడని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలలో టిడిపికి ఓటు వేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ గణేష్‌రెడ్డి,విద్యాసాగర్, రామచంద్రనాయుడు, మైనార్టీ సెల్ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి అన్వర్‌బాషా పాల్గొన్నారు.

## మడికయ్యలశివాలయంలో నాగేంద్రుని విగ్రహ ప్రతిష్ట

మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీయోగబోగేశ్వర స్వామివారి దేవస్థానం మడికయ్యల శివాలయంలో నవనాగేంద్రుల స్థిర విగ్రహ ప్రతిష్ట జరుగునని ప్రధాన అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 5, 6వ తేదీల్లో శివాలయంలో నవనాగేంద్రుని విగ్రహ ప్రతిష్ట గావిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల జాతకరిత్యా ఏదైనా సర్పదోషాలు, కాలసర్పదోషాలు, వివాహం కానివారు. సంతానం లేనివారు విగ్రహ ప్రతిష్టలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లె జిల్లా కేంద్రం

– జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటు – ఎన్నారై గాజుల శ్రీకాంత్ వెల్లడి

మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :



రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌లు ఇచ్చిన మాట మదనపల్లెను జిల్లా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నారనై గాజుల శ్రీకాంత్ తెలిపారు. మదనపల్లె నియోజకవర్గంలోని రామసముద్రం, నిమ్మనపల్లె మండలాల్లో శ్రీకాంత్ ఆధ్వర్యంలో మన జిల్లా, మన భవిష్యత్తు మన చేతుల్లోనే అన్న బ్యానర్లు ఏర్పాటు చేశారు. టిడిపి, జనసేన పొత్తును బలపరుస్తూ ఎన్నికల్లో ఉమ్మడి టిడిపి జనసేన పార్టీలను అధికారంలోకి తీసుకురావాలని శ్రీకాంత్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి మళ్ళీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అయితే ఈ రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. బలిజ సామాజిక వర్గానికి చెందిన గాజుల శ్రీకాంత్ పలుమార్లు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌లను కలసి నియోజకవర్గంలోని టిడిపి పటిష్టతపై వివరించానన్నారు.

## జనసేనపార్టీలో 75మంది యువత చేరిక

మదనపల్లె, మార్చి 3 ప్రభాతవార్త :



మదనపల్లె నియోజకవర్గం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మదనపల్లె జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో రామసముద్రం మండలం గొల్లపల్లె, చొక్కావాండ్లపల్లె, కురవపల్లె, రాగిమాకులపల్లె, బార్లపల్లెల నుంచి దాదాపు 75మంది యువత జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ఆదేశాలనుసారం ఉమ్మడి అభ్యర్థిని గెలిపించే దిశగా పనిచేస్తామని తెలిపారు. రాగిమాకులపల్లె నుంచి మంజునాథ్, నాని, భాస్కర్‌రెడ్డి, సురేంద్రల ఆధ్వర్యంలో వీరందరూ చేరినట్లు తెలిపారు.

## విద్యుత్‌షాక్ కొట్టి రైతు పరిస్థితి విషమం

మదనపల్లెక్రైం, మార్చి 3 ప్రభాతవార్త :



బావివద్ద స్టాటర్‌లో మరమ్మత్తు పనులు చేస్తుండగా కరెంటు షాక్ కొట్టి రైతు పరిస్థితి విషమంగా మారిన ఘటన బి.కొత్తకోట మండలంలో చోటు చేసుకొంది. మండలంలోని గుమ్మసముద్రం పంచాయితీ, గుండారిపల్లెకు చెందిన బయ్యప్ప కొడుకు రైతు సురేంద్ర(48)తన వ్యవసాయ బోరుబావి వద్దకు ఆదివారం మేకువ జామున వరి, కూరగాయల పంటలకు నీరు వదలడానికి తన భార్య రెడ్డమ్మతో కలసి వెళ్ళాడు. స్టాటర్ పనిచేయలేదని మరమ్మత్తు పనులు చేస్తుండగా రైతుకు కరెంటుషాక్ కొట్టడంతో తీవ్రంగా గాయడప్డాడు. ఆపస్మారక స్థితికి చేరుకొన్న భర్తను రెడ్డమ్మ కుటుంబీకులు సాయంతో చికిత్స కోసం 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు చేయించింది. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు.

## నిండు జీవితాకిని రెండు చుక్కలు

రామసముద్రం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పిహెచ్‌సి చెంబకూరు పిహెచ్‌సిలోని పలు పంచాయితీ గ్రామాల్లో పల్స్‌పోలియో వైసిపి మండల నాయకులు డాక్టర్ లీలా, నూరుల్లా, డాక్టర్ ప్రత్యూష పర్యవేక్షించారు. పోలియో మహమ్మారిని తరిమి కొట్టాలని మండల జడ్పిటిసి రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పలు పంచాయితీ అంగన్‌వాడీ కేంద్రంలోనూ పిహెచ్‌సిలోనూ, స్కూల్‌నందు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పోలియో మహమ్మారిని తరిమి కొట్టాలనిఅన్నారు. పిల్లలు జీవితంలో వెలుగులు నింపాలన్నారు. ఇలాంటి కార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి, రామచంద్రారెడ్డి, కేశవరెడ్డి, బిసి నాయకులు గెవెన్న, కన్వీనర్ నందరెడ్డి, సుబ్బారెడ్డి, రాధారెడ్డి, రెడ్డప్ప, దొడ్డిపల్లె ఆనంద, సర్దార్‌బాషా, సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వైసిపి సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్ పర్యటన

రామసముద్రం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని మదనపల్లె నియోజకవర్గ వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్సీలు తిప్పారెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డిలు సోమవారం పర్యటించనున్నట్లు మండల కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం మినికిలో గోకుల్ కళ్యాణ మండపంలో జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, సంగమిత్రాలు,గ్రామ వాలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## కురబలకోటలో పల్స్‌పోలియో

కురబలకోట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



కురబలకోట మండలంలో పల్స్‌పోలియో విజయవంతం అయ్యిందని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ అన్నారు. సామూహిక పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా 35పోలియో బూతులు ఏర్పాటు చేశామని తెలిపారు. 0-5సంవత్సరాల లోపు పిల్లలకు 3930మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు.పోలియోచుక్కలు 99.16శాతం పూర్తి చేశామన్నారు. మిగిలిన పిల్లలకు సోమ, మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి వేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరం

లక్కిరెడ్డిపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:



నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరమని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 3115 మంది పిల్లలకు గాను 3052 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి సుమలత తెలిపారు. 48 బూతుల్లో 5 రూట్లు 305మంది సూపర్‌వైజర్లను నియమించామని ఆమె తెలిపారు. నేడు, రేపు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి పోలియో చుక్కలు వేయిస్తామని పిల్లలకు రెండు రోజుల్లో వంద శాతం పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. ప్రస్తుతం 98% పూర్తి చేశామన్నారు.కార్యక్రమంలో శివశంకర్ నాయుడు, ఉప సర్పంచ్ రాజారెడ్డి, లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ చాన్ బాషా, ఎంపీటీసీ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 3, ప్రభాతవార్త :



అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. గంగమ్మ జాతర వారం రోజులు ఉండడంతో భక్తులు జాతరలో కిక్కిరిశారు. ఉదయం నుంచి భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. ఇతర ప్రాంగణమంతా శుభ్రం చేశారు. ఆలయ ఈవో రవీంద్రరాజు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. భక్తులకు తాగునీరు, అన్ని వసతులు ఏర్పాటు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు చెల్లు నారాయణ వంశీయులు చెల్లు శ్రీనివాసులు, గంగాధర్ యాదవులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి దర్శన భాగ్యాన్ని కల్పించారు.కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మార్కండేయ, నారాయణమ్మ, మధుసూదన్ పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మానానికి సహకరించండి

పీలేరు, మార్చి 03 ప్రభాతవార్తః



0-5 సంవత్సరాల వయస్సులోపు పిల్లల్లో పోలియో కారణంగా అంగవైకల్యం రాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సర్పంచి జీనత్‌షఫీ, ఎంపీపీ కంభం సతీష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని రేగళ్ల పీహెచ్‌సీ పరిధిలోని పీలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు 5 ఏళ్ల లోపు పిల్లలకు విధిగా పోలియోచుక్కలు వేయించి వారికి అంగవైకల్యం రాకుండా చూడాలన్నారు. డాక్టర్ కార్తీక్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమంలో 4287 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేసి 98 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. తల్లిదండ్రులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సీహెచ్ఓ జయలక్ష్మీ, ఉషారాని, రమాదేవి, చిన్నప్ప, సుస్మిత, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

పీలేరు, మార్చి 03 ప్రభాతవార్తః



చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజం నిర్మాణానికి సహకరించాలని తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో నిర్మూలన దినోత్సవం సందర్భంగా తలపులలో పిల్లలకు పోలియో చుక్కలు కార్యక్రమాన్ని చేపట్టారు. పీహెచ్‌సీ పరిధిలో అప్పుటే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలు 4074 మంది ఉండగా అందులో 3995 మందికి పోలియో చుక్కలు వేసి 98 శాతం ప్రగతి సాధించినట్లు డాక్టర్ తెలిపారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివద్ధి చేసి చూపిస్తా..!

పీలేరు, మార్చి 03 ప్రభాతవార్తః



వైకాపా ప్రభుత్వం ఐదేళ్లగా దోచుకోవడాలు, దాచుకోవడాలు ప్రతిపక్షాలపై అక్రమ కేసులు నమోదుచేసి ఇబ్బంది పెట్టడం తప్ప చేసిందేమీ లేదని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. కలకడ మండలం ఎనుగొండపాళెం పంచాయతీ ఎగువతాండా, దిగువతాండా పలు గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని తెదేపా ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంచి మహిళలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో అభివద్ధిని పరుగులు పెట్టిస్తానన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తాం ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భతి కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు అనుబంధ సంఘాలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధే ధ్యేయం

పులివెందుల రూరల్, మార్చి 3, ప్రభాతవార్త ః

ఆర్యవైశ్యుల అభివృద్ధే ధ్యేయంగా సమిష్టి కృషితో ముందకు వెళ్తామని కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్ శ్రేష్ఠి అన్నారు. చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రంలో ఆదివారం జిల్లా ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల నుండి వచ్చిన ఆర్యవైశ్యులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పోలియోను పూర్తిగా నిర్మూలిద్దాం : ఆర్‌డీవో హరిప్రసాద్

మదనపల్లెక్రైం, మార్చి 3 ప్రభాతవార్త :

దేశం నుంచి పోలియోను తరిమిగొట్టడమే ప్రభుత్వాల లక్ష్యమని మదనపల్లె ఆర్‌డివో హరిప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని రామరావుకాలనీ అర్బన్ హెల్త్‌కేంద్రంలో చిన్నారులకు పోలియోచుక్కల కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో మాట్లాడుతూ దేశంలో గత 10సంవత్సరాలలో మన దేశంలో ఎక్కడ పోలియో కేసు నమోదు కాకపోవడంతో దేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రకటించడం జరిగిందన్నారు. అయినా ముందుజాగ్రతచర్యగా ప్రధానమంత్రి నరేంద్రమోడి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిలు పోలియో చుక్కల కార్యక్రమం ఈ ఏడాది కూడా కొనసాగించటం జరిగిందన్నారు. మదనపల్లె డివిజన్ పరిధిలో 87139 మంది పిల్లలను గుర్తించటం జరిగిందన్నారు. వీరికి పోలియో చుక్కలు వేయటానికి పోలియో బూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మొబైల్ వ్యాన్లు, హైరిస్క్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పాఠశాలలు, దేవాలయాలు, బస్టాండ్ ప్రాంతాల్లో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని, 5 సంవత్సరాలలోపు చిన్నారులకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించుకోవాలన్నారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలని చిన్నారులను గుర్తించి సోమ, మంగళవారాల్లో వారి ఇళ్లవద్దకే వెళ్లి వేయటం జరుగుతుందన్నారు. మ దనపల్లె జిల్లా ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్లు పద్మాంజలి, ఎంఎస్ రాజులు పిల్లలకు పోలీయోచుక్కలను వేశారు. కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హె చ్ఓ డాక్టర్ లక్ష్మి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



### చిన్నారులకు పోలీయోచుక్కలు వేసిన నిస్సార్ అహ్మద్...

మదనపల్లె వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలీయో కేంద్రంలో చిన్నారులకు పోలీయో చుక్కలు వేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైద్యంకు అధిక ప్రాధన్యత ఇవ్వటం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయటం జరుగుతోందన్నారు.

## పేద అగ్రవర్ణాలకు వరం ఈడబ్ల్యూఎస్

గోపవరం,మార్చి 3 ప్రభాతవార్త;

పేద అగ్రవర్ణాల వారికి వరంలా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఏర్పడింది.ఈ సర్టిఫికెట్ వల్ల 10 శాతం రిజర్వేషన్లను అగ్రవర్ణాలకు చెందిన పేదలు,ఉద్యోగాలలో చదువులో పొందవచ్చు.ఈ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించిన విషయం తెలిసిందే. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందించే అన్ని అవకాశాలలో ఈ సర్టిఫికెట ' ద్వారా పది శాతం రిజర్వేషన్ సౌకర్యాన్ని పొందవచ్చు .మున్సిపాలిటీ ఏరియాలో 100 చదరపు గజాల ఇంటి స్థలం,రూరల్ ఏరియాలో 200 చదరపు గజాల ఇంటి స్థలం,5 ఎకరాల లోపు వ్యవసాయ భూమి,8 లక్షల సంవత్సర ఆదాయం,ఉన్నవారు ఈడబ్ల్యూఎస్‌కు అర్హులు,అదే విదంగా అఫిడవిట్,ఆదార్,పాస్‌పోర్టు సైజ్ పోటోతో సమీపంలో ఉన్న మీసేవలో లేదా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు.అగ్రవర్ణాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవచ్చు.ఇంకా ఏవైనా వివరాలు కావాలంటే సచివాలయాలలో సంప్రదించవచ్చు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తిరునాళ్ల మహోత్సవం

– ఆలయానికి రూ.50వేలు వితరణ

కడప కార్పొరేషన్, మార్చి 3, ప్రభాతవార్త:



కడప నగరంలోని బిల్టప్ సర్కిల్ వద్ద వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా పూజా కార్యక్రమాలతో పాటు పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, జి.ఎన్.ఆర్ జువెలర్స్ అధినేత గోవిందు నాగరాజు, పోలేరమ్మ ఆలయానికి రూ.50వేలు వితరణ భక్తురాలు కాంతమ్మ అందజేసినందుకు అభినందించారు. గోవిందు నాగరాజు మాట్లాడుతూ కూలీగా పని చేసే కాంతమ్మ ప్రతి రోజు రూ.200 జమ చేసి ఆలయం కోసం రూ.50వేలు వితరణ చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలస్వామిరెడ్డి, ఆలయ ధర్మకర్త సుబ్బారెడ్డి, హరి, వెంకటరత్నం, వాణి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అబాకస్, వేదిక్ మ్యాథ్స్‌లో విశ్వజ్యోతి విద్యార్థుల ప్రతిభ

జమ్మలమడుగు, మార్చి 3, ప్రభాతవార్త:



కడపలో ఆదివారం జరిగిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పరీక్షల్లో జమ్మలమడుగు విశ్వజ్యోతి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. అబాకస్‌లో 3వ తరగతి విద్యార్థి యశ్వంత్ 1వ స్థానం, 5వ తరగతి విద్యార్థి హరిజీత్ అబాకస్‌లో 1వ స్థానం, 6వ తరగతి విద్యార్థిని నాగభువన వేదిక్ మ్యాథ్స్‌లో 3వ స్థానం సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు.

## నేడు కలెక్టరేట్ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం

రాయచోటి, మార్చి 3, ప్రభాత వార్త :

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుండి జగనన్నకు చెబుదదాం స్పందన కార్యక్రమం అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ మండల డివిజన్‌లో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కోవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

కేవి.పల్లె, మార్చి 03 ప్రభాతవార్తః



మండలంలోని గ్యారంపల్లె గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 500 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. వారిలో కొంతమందికి చిన్నచిన్న వ్యాధులు ఉన్నట్లు గుర్తించి ఉచితంగా మదులు పంపినీ చేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు రవీంద్ర, రాజశేఖర్‌రెడ్డి, వినోద్‌కుమార్, ప్రవీన్, లోకేశ్వర్, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద చూపాలి

జడ్పీటీసీ గజ్జలశ్రుతి

కేవి.పల్లె, మార్చి 03 ప్రభాతవార్తః



మండలంలో పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా 4687 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు వేణుగోపాల్‌రెడ్డి, పావనగౌరి, రేష్మా, సంయుక్తంగా తెలియజేశారు. జిల్లా పరిశీలకులు వెంకటేష్ గుండ్రేవారిపల్లెలో పల్స్ పోలియో కేంద్రాన్ని తనికీచేసి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పకుండా పోలియోచుక్కలు వేయించాలని సూచించారు. గర్నిమిట్ట పీహెచ్‌సీలో మండల జడ్పీటీసీ గజ్జల శ్రుతి చిన్నారులకు పోలియోచుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదనపు వైద్యులు సాయి శిరీషా, అర్చన పాల్గొన్నారు.

## .వేంపల్లె ప్రజలు సంక్షేమం, అభివృద్ధి కోరుకుంటున్నారు

– టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

వేంపల్లె, మార్చి 3, ప్రభాతవార్త ః



వేంపల్లెలోని ప్రజలు సంక్షోభం కోరుకోవడం లేదని, సంక్షేమం, అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు కోరుకుంటున్నారని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. వేంపల్లెలోని రాజారెడ్డినగర్, పిల్లస్వామిగుట్ట, శ్రీరామ్‌నగర్, జగన్ హోటల్ ఏరియా, తదితర ప్రాంతాల్లో బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి, ఆయన సతీమణి లతారెడ్డిలు ఇంటింటికి వెళ్లి టీడీపీ–జనసేన ఉమ్మడి మేనిఫెస్టో సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు.సమస్యలు లేకుండా చేస్తామని ప్రజలకు వివరిస్తూ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు మునిరెడ్డి, తెలంగాణ వలి, దర్బార్, డి.వి.సుబ్బారెడ్డి, జయచంద్రారెడ్డి, రమేష్, భద్ర, గండి దేవస్థాన మాజీ ఛైర్మన్ రమణ, తితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటి ప్రచారంలో తెదేపా అభ్యర్థి రోషన్న

కాశినాయన,మార్చి 03,ప్రభాతవార్త:



కాశినాయన మండలం ఇంటింటి ప్రచారంలో భాగంగా అంగంపల్లె, కొట్టాలపల్లి, అక్కంపేట, గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోను అందులో ప్రవేశపెట్టిన ఆరు కీలకమైన పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ యువత ఎక్కువగా నిరుద్యోగంతో ఉన్నారు కాబట్టి మన తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశ కల్పించే బాధ్యత మన చంద్రన్న తీసుకుంటారని మరియు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా సైకిల్ గుర్తుకు ఓటేసి బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్ను గెలిపించమని కోరిన బొజ్జా రోశన్న గారు...ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాశి నాయన మండలాధ్యక్షులు రాజారెడ్డి,జిల్లా ఉపాధ్యాక్షులు మురుకూటి గురువిరెడ్డి,తెలుగు యువత అధ్యక్షులు పంగా రవీంద్ర రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి,దుగ్గిరెడ్డి,లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి,రోహిత్ రెడ్డి,కిట్టయ్య యాదవ్,చెన్నారెడ్డి, అమ్మవరం షరీఫ్,నాగరాజు,రఘురాం రెడ్డి,రామ సుబ్బారెడ్డి, వెంకటపుబ్బయ్య, పీరయ, మధుసూదన్ రెడ్డి,కమల్నాథుడు,ప్రభాకర్, గురుయ్యా,పుల్లయ్య, ఓబులం, అడవి రాముడు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు బావితరాలకు వరం

గోపవరం,మార్చి 3 ప్రభాతవార్త;



రెండు పోలియో చుక్కలు బావితరాలవారికి వరం అని మండల వైద్యాధికారి మహేశ్వర్‌రెడ్డి అన్నారు.మండలంలోని అన్ని గ్రామాలలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగ వైకల్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.5 రూట్లలో 48 బూతుల ద్వారా 5839 మంది చిన్నారులకు చుక్కలను వేశామన్నారు.0 నుంచి 5 సంవత్సరాల వారికి వేయడం జరిగిందన్నారు.98.1 శాతం పోలియో చుక్కలను వేయడం జరిగిందన్నారు.ఇంటి ఇంటికీ వెళ్లి మిగిలిన చిన్నారులకు చుక్కలను వేస్తామన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ గౌస్,హెల్తసూపర్‌వైజర్ శివరామిరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎద్దులవారికోట ప్రజల రుణం తీర్చుకుంటా

– రాజంపేట పార్లమెంటు టీడీపీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం

తంబళ్లపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం ఆర్ఎన్ తాండా పంచాయతీ ఎద్దులవారికోట ప్రజల రుణం ఎప్పటికైనా తీర్చుకుంటానని రాజంపేట పార్లమెంటు టీడీపీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం తెలిపారు. ఆదివారం ఎద్దుల వారికోటలో జరిగిన దేవర ఎద్దుల నోము జాతరలో ఆయన పాల్గొని దేవ ఎద్దు, స్థానిక ప్రజల కుల దైవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీరావదాలు పొందారు. ఈ సందర్భంగా దేవర పూజారులు మాజీ సర్పంచ్ సిద్దమల్‌రెడ్డి, నందిరెడ్డిలు సఉగవాసి సుబ్రమణ్యంకు తీర్థ ప్రసాదాలు అందజేసి వచ్చే ఎన్నికల్లో ఘన విజయం తప్పదని విజయ సంకేతం అందించారు. ఈ సందర్భంగా జాతరలోని ప్రజలకు అభివాదం చేస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నన్ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో పాటు మహిళామతల్లులకు అభివాదం చేస్తూ కోరారు. అనంతరం జాతరలో ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదించి పురాతన సంస్కృతి సంప్రదాయాలను కొనసాగిస్తున్న ప్రజానీకానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట తెదేపా పార్లమెంటు అభ్యర్థిగా ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించడం ఖాయమని ఇందులో భాంగా తంబళ్లపల్లిలో సైతం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందన్నారు. ఈ అరాచక వైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయాని రాబోయేది టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని తిరిగి చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి బాటలు పట్టడం ఖాయమన్నారు. అనంతరం ఆయన తన గెలుపుపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట తంబళ్లపల్లె జనసేన ఇన్‌ఛార్జి సాయినాథ్, టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు కొటాల శివకుమార్, శివకుమార్, అశోక్ రాయల్, జనసేన పార్టీ యూత్ లీడర్ ధన, అరుణ్, ఉపేంద్ర, టీడీపీ, జనసేన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీయం రిలీఫ్ పండ్ పేదలకు ఒక వరం లాంటిది

ఎంపీపీ గాలివీటి రాజంధ్రనాథ రెడ్డి

వీరబల్లి, మార్చి03,ప్రభాత వార్త :

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సియం రిలీఫ్ పండ్ ప్రజల పాలిట ఒక వరంలాంటిదని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మట్లి గ్రామ పంచాయితీ పెద్దూరుకు చెందిన తాంద్ర వెంకమ్రణకు సియం రిలీఫ్ పండ్ కింద రూ.5లక్షల చెక్కును ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కష్టపడి అనేక రకాలుగా ఆరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు వైద్యం చేయించుకునేందుకు డబ్బులే లేక అప్పులు చేసుకొని వైద్యం చేయించుకుంటే ఆడబ్బులను తిరిగే సియం రిలీఫ్ పండ్ పేరుతో వారికి అందజేసి వారి మోములో చిరునవ్వులు చిందించి వారి కుటుంబాన్ని అప్పులు ఊబిలో కూరుకుపోకుండా కాపాడి వారిని ఆర్థికంగా ఆదుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు నాగభూషణం, రామాంజులురెడ్డి,వైసిపి నాయకులు ఆరం రెడ్డి, నరేంద్ర,పెంచలయ్య,రమేష్ పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో విజయవంతం

పెండ్లిమర్రి, మార్చి 3, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి ఆరోగ్య కేంద్ర పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాలలోపు 2201 మందికి గాను 2155 మంది పిల్లలకు వేయడం జరిగింది. మొత్తంగా 98% పిల్లలకు చుక్కలు వేయడం జరిగిందని మండల వైద్యాధికారులు డా.ప్రసాద్, డా.సమీరా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.కార్యక్రమాన్ని మండల వైస్‌ఛైర్మన్ బాలయ్య, పెండ్లిమర్రి సర్పంచ్ నాగమల్లారెడ్డిపల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్యంలో ప్రారంభించారు.

## మరోసారి వైసీపీని ఆదరించండి

బద్వేలు అర్బన్ , మార్చి 03 ప్రభాతవార్త :



రానున్న సార్వత్రిక ఎన్నికలలో అభివద్ధికి మారు పేరుగా నిలిచిన వైసీపీకి ప్రజలు పట్టం కట్టాలని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు కోరారు.ఆదివారం పట్టణంలోని 16వ వార్డులో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగారు వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో ప్రతి ఇంటికి పలు సంక్షేమ పథకాలు అందాయని, తమకు అవకాశం ఇస్తే ఈ పథకాలు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. అంతేగాకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే అన్ని సేవలు అందుతున్నాయని, ఎలాంటి సర్టిఫికెట్లకుకార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వంలో లేని విధంగా ప్రతి నెలా 1వ తేదిన అవ్వా,తాతలకు ఇంటి వద్దకే వచ్చి వాలంటీర్లు పెన్షన్ అందిస్తున్నారన్నారు.వార్డులోని పలువురు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను శాలువాలతో సత్కరించి తమ అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ సమన్వయకర్త రమణారెడ్డి, కుడా ఛైర్మన్ గురుమోహన్, మున్సిపల్ జేసీపీ కన్వీనర్ యద్దారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, చెన్న క్రిష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు సాయిక్రిష్ణ, గోపాలస్వామి శింగసాని శివయ్య, రమేష్‌బాబు, శివయ్య, కరిముల్లా, పోలిరెడ్డి, ఓబుళరెడ్డి, రమణయ్య, దుద్దుకూరి సత్యం,స్థానిక వార్డు నాయకులు నిమ్మకాయల గురివిరెడ్డి, శివారెడ్డి, పెంచలబాబు, చెన్నయ్యతో పాటు అనిల్‌కుమార్‌రాజు, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, తోట నాగేశ్వరరావు, సరిటాల మౌలాలి, డాక్టర్ శ్రీను,బండారు సురేష్, హరి, పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొలతల ఏర్పాట్లను పరిశీలించిన సీఐ నాగరాజు

పెండ్లిమర్రి, మార్చి 3, ప్రభాతవార్త:

మహాశివరాత్రి సందర్భంగా పొలతల ఉత్సవాలను ఆదివారం సీఐ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలతలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవోకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా కోనేర్ల వద్ద మహిళా భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. క్యూలైన్లు, పార్కింగ్ తదితర వసతులు కల్పించాలని పేర్కొన్నారు. అక్కదేవతల వద్ద బారికేడ్లు ఏర్పాట్లు చేసి దర్శన భాగ్యం కల్పించాలన్నారు. పొలతల క్షేత్రంలో మద్యం తదితర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. కండీషన్‌లో ఉన్న బస్సు సర్వీసులు నడిపి ప్రయాణికులకు, భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. క్రేన్లు కూడా అందుబాటులో ఉంచుకుంటే ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఎస్సై సునీల్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వద్దిరాలలో బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

జమ్మలమడుగు, మార్చి 3, ప్రభాతవార్త:



మైలవరం మండలం వద్దిరాల గ్రామంలో బాబు స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ, జ్యోతమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. ఈ పథకాల ద్వారా మహిళలకు, విద్యార్థులు, నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో సూర్య పెద్దిరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, కొండయ్య యాదవ్, పాపిరెడ్డి, బాలరాజు, గురువయ్య, నీలకంఠారెడ్డి, హరి యాదవ్, గంగాధర్, గోపాల్, పెద్దిరాజు, ఓబులేసు, లచ్చన్న, అంకాల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, సుబ్బు, జంగం బ్రదర్స్, నరసింహులు, అంకాల్, సుదర్శన్‌రెడ్డి, రవి, పెద్దిరాజు, పుల్లయ్య, సూర్యుడు, సుధీర్, మహేష్, రమేష్, ఆంజనేయులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో విజయవంతం

చిన్నమండెం, మార్చి 3(ప్రభాతవార్త):



మండల పరిధిలోని చిన్నమండెం, చాకిబండ ప్రభుత్వ వైద్య ఆసుపత్రుల పరిధిలో వైద్యాధికారులు రియాజ్, సునీతల ఆధ్వర్యంలో 47 బూత్‌లలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నమండెం పరిధిలోని 21 బూత్‌లలో 1810 మందికి గాను 1798 మందికి పల్స్‌పోలియో చుక్కలను వినియోగించారు. అలాగే చాకిబండలో 1739 మందికి గాను 1700 మంది పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి రెండు ఆసుపత్రుల పరిదిలో 99 శాతం పూర్తి చేశారు. మిగిలిన వారికి కూడా సోమవారం వేసుకోని వారిని గుర్తించి వారి ఇండ్లకు వెళ్లి పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

## పల్స్ పోలియో 97% నమోదు

సంబేపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం 97% నమోదైనట్లు వైద్యాధికారులు సూర్యనారాయణరెడ్డి, మధుసూదనరెడ్డి, సునీల్ నాయక్, శ్రీధర్ నాయకులు తెలిపారు. సంబేపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 2171 మంది పిల్లలకు గాను 2127 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశామని తెలిపారు దేవపట్ల ఆరోగ్య కేంద్రం పరిధిలో 1923 మందికి గాను 1825 మందికి వేయడం జరిగిందన్నారు. మండలంలో ఆరు రూట్లు 51 సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన మూడు శాతం సోమ, మంగళవారం ఇంటింటికి వెళ్లి చుక్కలు వేసి వంద శాతం నమోదు చేస్తామని తెలిపారు.

## బెదిరించి పదవులు పొంది పార్టీలో పబ్బం గడిపే రోజులు పోయాయి

– బేపారి మహమ్మద్ ఖాన్

రాయచోటి, మార్చి 3, ప్రభాత వార్త :



బెదిరించి పదవులు పొంది పార్టీలో పబ్బం గడిపే రోజులు పోయాయని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సిపి మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు. రాయచోటి పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పది మందికి సహాయం చేసే వారికి అండతో పాటు సముచిత పదవులు దక్కుతాయన్న విషయం గుర్తు పెట్టుకోవాలి అన్నారు. నా ముస్లీం అంటూ కపట ప్రేమ చూపిస్తున్న వారంతా పవిత్రమైన బక్రీద్ పర్వదినం రోజున ముస్లింలపై అక్రమ కేసులు బనాయిస్తే నోరు మెదపలేదన్నారు. సామాన్యమైన ముస్లీం మైనార్టీలకు పదవులు ఇవ్వడం పట్ల మాజీ కో ఆప్షన్ సభ్యుడు సలావుద్దీన్ జీర్ణించుకోలేకపోతున్నారని బేపారి మహమ్మద్ ఖాన్ ఆరోపించారు. చిరు వ్యాపారం చేసుకునే వ్యక్తికి మున్సిపల్ చైర్మన్ పదవి రావడానికి ఎమ్మెల్యే కృషి లేదా, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో గౌరవ న్యాయస్థానంకు జరిగిన నిజాలను తెలియపరిచి ఆ కేసులు తొలగించేందుకు కృషి చేసింది ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషి చేశారని బేపారి మహమ్మద్ ఖాన్ తెలిపారు. రాజకీయంగా ఎదుర్కొనలేక పక్కా ప్లాన్‌తో ఎమ్మెల్యేపై బురద చల్లే ప్రయత్నం ఈ విమర్శలే అని ప్రజలందరికీ తెలుసుకున్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. 2009 నుంచి 2019 వరకు నాలుగు సార్లు గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారంటే ఆయనపై ప్రజలకు ఎంత నమ్మకం ఉందో అర్థం చేసుకోవాలన్నారు. పదవి కోసం పార్టీలో ఉంటూ వెన్నుపోటు పొడిచిందన్నేది ఎవ్వరనేది ప్రజలందరికీ తెలుసునన్నారు. రాయచోటి ప్రాంతానికి ఏదో ఒకటి చేయాలని అనునిత్యం పరితపించే నాయకుడుపై లేనిపోని ఆరోరపణలు చేయడం ఆయన విజ్ఞనతకే వదిలేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న పాలనను చూసి రానున్న ఎన్నికలలో పార్టీ కోసం కష్ట పడేందుకు అన్ని సామాజిక వర్గాల యువత ఉత్సాహవంతంగా ఎదురుచూస్తున్నారన్నారు. మేము కానీ మా నాయకులం కానీ ఎప్పుడు చెప్పిన ఒక్కటే మాట ప్రజలకు మేలు చేస్తున్నాం వారి ఆదరణ ఉన్నతవరకు మమ్మల్ని ఎవ్వరూ కూడా ఏమి చేయలేరని హెచ్చరించారు.

## పోలియో రహిత సమాజం కోసం అందరూ పని చేయాలి

– ప్రాజెక్టు డైరెక్టర్ శశికళ



రాయచోటిటౌన్, మార్చి 3, ప్రభాత వార్త :

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పోలియో రహి త సమాజం కోసం అందరూ పని చేయాలని ఐసిడి ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శశికళ కోరారు. రాయచోటి పట్ట ణం రాజుల కాలనీలోని ప్రా థమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె అకస్మికంగా తనిఖీ చేసి అనంతరం పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవ త్సరాలలోపు వారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆమె కోరారు. తల్లిదండ్రులు ఎక్కడ అపోహాలకు గురి కాకుండా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రస్తుత కార్యక్రమాల్లో పల్స్ పోలియో వంద శాతం విజయవంతం చేయడంలో అధికారుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఆమె వెంట సిడిపిఓ సూపర్‌వైజర్లు నాగమణి, సుగుణ, అంగన్‌వాడి కార్యకర్తలు బంగారు పాప, రమాదేవి, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాషాయ కండువా కప్పుకొన్న వీరాంజనేయప్రసాద్




రాయచోటి, మార్చి 3, ప్రభాత వార్త :

రాయచోటి నియోజక వర్గం చిన్నమండెం మండలం ప్రముఖ పారిశ్రామికవేత్త మొడెం వీరాంజనేయ ప్రసాద్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరిన కండువా కప్పుకున్నారు. మొడెం వీరాంజినేయ ప్రసాద్ రాయచోటి నియోజకవర్గంలో తొగటవీరక్షత్రియ సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘానికి ఎంతో కృషి చేశారు. చౌడేశ్వరి దేవాలయాలకు భారీగా నిధులు, విరాళాలు అందజేశారు. మల్లూరమ్మ జాతరకు దాదాపు కోటి రూపాయలు ఖర్చు పెట్టి జాతర భారీగా నిర్వహించారు. అప్పట్లో వైసిపి నేతలతో సఖ్యతగా మెలిగేవారు, కాలక్రమేనా వైసిపి నేతలు ఆయనను అణగదొక్కడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మొడెం వీరాంజనేయప్రసాద్ గత కొంతకాలంగా రాజకీయ పార్టీలకు దూరంగా ఉన్నారు. అయితే భారతీయ జనతా పార్టీ ఆయన సేవలను చూసి జాతీయ జాయింట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ శివప్రకాశ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మధుకర్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ నారాయణ, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సాయిలోకేష్ ఆధ్వర్యంలో వీరాంజినేయప్రసాద్ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.

## పకడ్బందీగా ఓపెన్ స్కూల్ పరీక్షలు – ఆర్‌జెడి



రాయచోటి, మార్చి 3, ప్రభాత వార్త :

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం (ఏపి ఓపెన్ స్కూల్ సొసైటి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదో తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు రాఘవరెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఉదయం స్థానిక డైట్ విద్యా కేంద్రంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో పాలు పంచుకుంటున్న ఛీఫ్ సూపరింటెండెంట్లకు, డిపార్ట్‌మెర్ అధికారులకు సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి మాట్లాడుతూ ఎటువంటి లోటుపాట్లు జరగకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశానికి హాజరైన అన్నమయ్య జిల్లా డిఇఓ శివప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ రెగ్యులర్ విద్యార్థులకు ఉదయం పరీక్ష ఉండగా ఓపెన్ స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి పరీక్ష ఉంటుందన్నారు. అధికారులకు కేటాయించిన కేంద్రంలో పరీక్షల నిర్వహణకు కేటాయించిన కేంద్రంలో పరీక్షల నిర్వహణకు అన్ని వసతులు ఉన్నాయా లేదా ఒకేసారి చూసుకోవాలన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలను 16 కేంద్రాలలో నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అనంతరం ఓపెన్ స్కూల్ పరీక్షల రాష్ట్ర ఆకోర్డినేటర్ అక్బర్‌అలి మాట్లాడుతూ విద్యార్థి హాల్ టికెట్ నందు సబ్జెక్టు ప్రశ్నపత్రం జారీ చేయాలన్నారు. ఇన్విజిలేటర్లు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ సుబ్బారెడ్డి, ఛీఫ్ సూపరింటెడెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలతో చిన్నారి బంగారు భవిష్యత్‌కు నిండు నూరేళ్ల రక్ష

– జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

రాయచోటి, మార్చి 3, ప్రభాత వార్త :

0-5 సంవత్సరాలలోపు వయస్సు చిన్నారులం దరికీ రెండు పోలియో చుక్కలు వేయించండి, చిన్నారి బంగారు భవిష్యత్తుకు నిండు నూరేళ్ల రక్షను ఇవ్వండి. పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం అని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పిలుపునిచ్చారు. జిల్లాలో నేటి నుండి మార్చి 5వ తేదీ వరకు జగనన్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆది వారం రాయచోటిలోని పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్ర మాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి మూడు రోజుల పాటు మార్చి 5వ తేదీ వరకు చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1.93.946 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా వై ద్య ఆరోగ్యశాఖ కృషి చేస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలియో నిర్మూలన వంద శాతం సాధ్యం అవుతుందన్నారు.4,5 తేదీల్లో మొబైల్ టీంల ద్వారా ఇంటింటికి వెళ్లి వేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా 46 మొబైల్ పోలింగ్ కేంద్రా లు, 45 ట్రాన్సిట్ పాయింట్లలో 161 రూట్ సూపర్‌వైజర్‌లను వైద్యశాఖ ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పోలి యో చుక్కలు వేయించి చిన్నారుల బంగారు జీవితానికి రెండు చుక్కలు నిండు నూరేళ్ల జీవితానికి రక్షణను ఇవ్వాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని భవిష్యత్తు తరాలకు సంపూర్ణ ఆరోగ్యకర పౌరులను అందిద్దామని పిలుపునిచ్చారు.

## దేశం తీర్థం పుచ్చుకున్న మైనార్టీ సోదరులు

రాయచోటి, మార్చి 3, ప్రభాత వార్త :



రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పోటీ చేసి ఓడిపోయిన అల్లాబకష్ తన అనుచరులతో కలిసి ఆదివారం రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి బాలసుబ్రమణ్యం, టిడిపి పాలకమండలి మాజీ సభ్యుడు ప్రసాద్‌బాబు, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు ఖాదర్‌బాషా, మాజీ కో ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్ బాషా ఖాన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, మార్చి 03 ప్రభాతవార్త:



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం కలకడ మండలం శ్రీనివాస కాంప్లెక్సులో బూత్ సర్పంచిలు, ఎంపీటీసీలు, నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపుకు ప్రతి ఓటు కీలకమని ప్రతి పోలింగ్ బూతులను మెజారిటీ పెంచేందుకు కషిచేయాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించాలని రాష్ట్రానికి రెండోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, జడ్పీటీసీ హారిక , మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, మనోహర్ రాజ్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ పండ్ ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం

బద్వేలు అర్బన్ , మార్చి 03 ప్రభాతవార్త :



నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం లాంటిదని వైసీపీ యువనాయకులు వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి అన్నారు. ఆదివారం బయనపల్లె గ్రామంలో వైసీపీ యువజన విభాగ అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా దేవసాని ఆదిత్యరెడ్డి, యూత్ ఇన్ పాలిటిక్స్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి సారథ్యంలో రూ.50కోట్లతో బద్వేలు మున్సిపాలిటీలో ఎక్కడా లేనివిధంగా సీసీ రోడ్లువేయడం జరిగిందని, అలాగే రెవెన్యూ డివిజన్ గా తీసుకురావడంతో పాటు సీమాంక్ ఆసుపత్రిని 50 పడకలుగా తయారుచేయడం, వైసీపీ పరిపాలనలో బద్వేలు ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని, 2024 వైసీపీ గెలుపునకు యువత కష్టపడి పనిచేయాలని బద్వేలు గడ్డపైన వైసీపీ జెండాను ఎగురవేయాలని ఆయన పలువురికి పిలుపునిచ్చారు. అనంతరం బయనపల్లె గ్రామానికి చెందిన భూమిరెడ్డి వెంకటరమణారెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.50వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో రాధాక్రిష్టారెడ్డి, హరిక్రిష్టారెడ్డి, సుబ్బారెడ్డి, బండారు సురేష్ బాబు, నరసారెడ్డి, గొడుగునూరు ప్రతాప్, హరి,శ్రీకాంత్‌రెడ్డి, రుద్రవరం రాము, మూడు మండలాల యూత్ నాయకులు పాల్గొన్నారు.

## సతీష్‌రెడ్డిని కలిసిన వైకాపా యువనేత అర్జున్‌రెడ్డి

పులివెందుల, మార్చి 3, ప్రభాతవార్త ః



వైఎస్ఆర్‌సీపీలో చేరిన ఎస్.వి.సతీష్‌రెడ్డి వేంపల్లెకు వచ్చిన సందర్భంగా ఆదివారం చింతలజూటూరు గ్రామానికి చెందిన వైకాపా యువనేత అర్జున్‌రెడ్డి గజమాలతో సత్కరించారు. సతీష్‌రెడ్డి వైకాపాలో చేరడం పార్టీకి క్యాడర్‌కు కొత్త ఉత్సాహం వస్తోందన్నారు. మొదటి నుండి మా కుటుంబం చింతలజూటూరులో సతీష్‌రెడ్డి వైపే ఉన్నామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు నచ్చి మేము వైకాపాలో చేరామని, ఇప్పుడు సతీష్‌రెడ్డి వైకాపాలో చేరడం శుభపరిణామం అన్నారు. శాసనమండలి మాజీ డిప్యూటి చైర్మన్‌గా సతీష్‌రెడ్డి పులివెందుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఇప్పుడు మళ్లీ పులివెందుల అభివృద్ధి కోసం వైకాపా తరపున కృషి చేస్తారనే నమ్మకం క్యాడర్‌లో ఉందన్నారు. టీడీపీ సతీష్‌రెడ్డిని అనుమానించిందని, రాబోయే ఎన్నికల్లో టీడీపీకి కనీసం డిపాజిట్ కూడా దక్కదని ముఖ్యమంత్రి జగన్ లక్ష ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు.

## 100శాతం పల్స్‌పోలియో నమోదు

పులివెందుల, మార్చి 3, ప్రభాతవార్త ః

పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పులివెందుల మండలంలోని 57బూత్‌లలో 8733 పిల్లలకు గాను 8789మంది పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హాఫీజుల్లా, సివిల్ సప్లైస డైరెకక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కమీషనరు రమణారెడ్డి, డాక్టర్ శాంతికుమార్, డాక్టర్ లిఖిత, డాక్టర్ ప్రత్యూష, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

– **వేంపల్లె** ః వేంపల్లె మండల వ్యాప్తంగా ఆదివారం ఏర్పాటు చేసిన 51 పల్స్‌పోలియో కేంద్రాల్లో కార్యక్రమం విజయవంతమైందని ఎంపీడీవో దివిజ సంపతి అన్నారు. వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఏపీసీసీ మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి స్థానిక నాలుగురోడ్ల కూడలిలో పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు.వైకాపా కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, అలిరెడ్డిపల్లె సచివాలయంలో మార్కెట్ కమిటి డైరెక్టరు వి.రామకృష్ణారెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, వైస్ ఎంపీపీ బాబాషరీఫ్, ఎంపీటీసీలు కటిచ చంద్ర, ప్రదీప్, ఖాన్, భారతి, మాజీ సర్పంచి ఆర్ఎల్‌వి ప్రసాద్, మైనార్టి నేత నిసార్‌బాషా, కోఆప్షన్ సభ్యుడు అస్సానయ్య, వార్డు సభ్యులు గణేష్, అంజి, షామీర్, సునీల్, బికారి, తదితర నేతలు పాల్గొని చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు స్వాతిసాయి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివితే విజయం మీదే

– మోటివేషన్ స్పీకర్ బి. సుబ్రమణ్యం

రాయచోటి, మార్చి 3, ప్రభాత వార్త :



పదోతరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు ప్రణాళిక బద్దంగా చదవాలని ఆధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రముఖ మోటివేషన్ స్పీకర్ బి. సుబ్రమణ్యం అన్నారు. రాయచోటి పట్టణం సంజీవనగర్ కాలనీలో శ్రీసాయిబాబా గుడి ప్రాంగణంలో శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై విద్యార్థినీ, విద్యార్థులకు ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ప్రముఖ మోటివేషన్ స్పీకర్ బి. సుబ్రమణ్యం హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ స్థితిలో ఉండడానికి ప్రేరణ తల్లిదండ్రులు, గురువు అని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ తన జీవిత గమ్యాన్ని నిర్ధేశించికుని అంకితభావం, కృషి, పట్టుదల పెంపొందించుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఫలితం రానప్పటికీ కృంగిపోకుండా ఆత్మహత్యలకు పాల్పడడం, కార్యం నుండి వైదొలగడం వంటి వాటికి స్వస్తిపలికి అడుగులు ముందుకు వేయాలని వివరించారు. కార్యక్రమంలో జడ్పి హైస్కూల్, సంబేపల్లె ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహారెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో బాగా తెలిసిన ప్రశ్నలకు మొదటి సమాధానాలు రాసి తర్వాత మిగిలిన అన్ని ప్రశ్నలకు కూడా తెలిపిన సమాచారం వరకు సమాధానాలు రాయాలని సూచించారు. రాయచోటి పట్టణ ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బయారెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో సమయంలో ఆహారపు నియమాలను పాటించి ఆరోగ్యం పట్ట తగు జాగ్రత్తలు తీసుకొని ఇలాంటి అవగాహన కార్యక్రమాలను వినియోగించుకొని భయం, ఒత్తిడిని తొలగించుకొని మానసికంగా సంసిద్ధం కావాలని తెలియజేశారు. శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్నందున మొబైల్ వినియోగానికి దూరంగా ఉండాలని కాలాన్ని సద్వినియోగం చేసుకొని చదివిన పాఠ్యాంశాలను పునఃశ్చరణ చేసుకొని చదివిన పాఠ్యాంశాలను అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పట్టణ పరిసర ప్రాంత పాఠశాలల నుండి సుమారు 220 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.